


రుద్రంగి: బీఆర్ఎస్‌లో చేరిన బీజేపీ నాయకులతో చల్మెడ లక్ష్మీ నరసింహారావు, నాయకులు



వేములవాడ: బీఆర్ఎస్‌లో చేరిన కౌన్సిలర్‌తో చల్మెడ, చైర్‌పర్సన్ మాధవి, నాయకులు

# బీఆర్ఎస్ గెలుపే లక్ష్యంగా పని చేయాలి

- వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు
- రుద్రంగిలో బీఆర్ఎస్‌లో చేరిన వివిధ పార్టీల నాయకులు

రుద్రంగి, నవంబర్ 11: రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కారు గుర్తు గెలుపే లక్ష్యంగా పని చేయాలని వేములవాడ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీ నరసింహారావు కార్యకర్తలకు సూచించారు. శనివారం రుద్రంగి మండల కేంద్రానికి చెందిన 15మంది నాయకులు బీజేపీ, కాంగ్రెస్, బీఎస్పీని వీడి రాష్ట్ర ప్రణాళికా సంఘం ఉపాధ్యక్షుడు బోయినపల్లి వినోద్‌కుమార్, వేములవాడ నియోజకవర్గ బీఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి చల్మెడ లక్ష్మీనరసింహారావు సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. బీజేపీ మాజీ మండలాధ్యక్షుడు రాసూరి నర్సారెడ్డి, నాయకులు నన్నారపు చక్రధర్, బాసని దయానందం, ధర్మారెడ్డి, ఆవునూరి నరేశ్ అక్కినపెల్లి నర్సింగారావు, దయ్యాల రాజయ్య, అక్కినపెల్లి సాత్విక్, అక్కినపెల్లి శేఖర్, తర్రె నరేందర్, రాగుట్ల దేవయ్య, కాదాసు నారాయణ తదితరులు ఆయా పార్టీలను వీడి బీఆర్ఎస్‌లో చేరారు. ఈసందర్భంగా వారికి బోయినపల్లి వినోద్‌కుమార్, చల్మెడ లక్ష్మీనరసింహారావు గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. నూతనంగా పార్టీలో చేరిన నాయకులను ఉద్దేశించి చల్మెడ మాట్లాడారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను, మ్యానిఫెస్టోను ఇంటింటికీ తీసుకెళ్లాలని కోరారు. సీఎం కేసీఆర్‌ను మూడోసారి ముఖ్యమంత్రిగా చేయాలని పిలుపునిచ్చారు. వేములవాడలో బీఆర్ఎస్ గెలుపే లక్ష్యం గా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంగం స్వరూపారాణి, జడ్పీటీసీ గట్ల మీనయ్య, సెస్ డైరెక్టర్ ఆకుల గంగారాం, బీఆర్ఎస్ నాయకులు తీగల వెంకటేశ్వరరావు, దయ్యాల కమలాకర్ తదితరులు పాల్గొన్నారు.

### బీఆర్ఎస్‌లోకి బీజేపీ కౌన్సిలర్

వేములవాడ, నవంబర్11: వేములవాడ పట్టణంలోని 12వ వార్డు బీజేపీ కౌన్సిలర్ రామతీర్థపు కృష్ణవేణి-హరీశ్ దంపతులు శనివారం బీఆర్ఎస్‌లో చేరారు. వారికి చల్మెడ గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ రామతీర్థపు మాధ వి, కో-ఆప్షన్ సభ్యుడు కట్కూరి శ్రీనివాస్, నాయకులు రామతీర్థపు రాజు, తీగల వెంకటేశ్వర్‌రావు, మాదాడి గజానందరావు, గోపు బాలరాజు, రామతీర్థపు హరీశ్, ముప్పిడి శ్రీనివాస్, గడ్డమీది శ్రీనివాస్ పాల్గొన్నారు.

# చల్మెడను భారీ మెజార్టీతో గెలిపించాలి

- ఇంటింటా బీఆర్ఎస్ నాయకుల ప్రచారం

వేములవాడ రూరల్, నవంబర్ 11: మండలంలోని మర్రిపల్లి, వట్టెంల, సంకెపల్లి, రుద్రవరం తదితర గ్రామాల్లో బీఆర్ఎస్ నాయకులు ఇంటింటా ప్రచారం నిర్వహించారు. వట్టెంల గ్రామంలో ప్రచారం సందర్భంగా వృద్ధులకు అల్పాహారం అందజేశారు. మర్రిపల్లి, సంకెపల్లిలో ప్రభుత్వ పథకాలను వివరిస్తూ, బీఆర్ఎస్‌ను మరోసారి గెలిపిస్తే పింఛన్‌తో పాటు కొత్త పథకాలు వస్తాయని అవగాహన కల్పించారు. మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్‌ను, వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనర్సింహారావును భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు. కారు గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థించారు. ప్రచారంలో బీఆర్ఎస్ నాయకులు గుడిసె విష్ణువర్ధన్, రాజేశం, మల్లేశం, పరశురాములు, శ్రీనివాస్, శ్రీధర్, బుచ్చయ్య, రాజు, మల్లేశం పాల్గొన్నారు.

### పార్టీ కార్యాలయం ప్రారంభం

వేములవాడ రూరల్, నవంబర్ 11: వేములవాడ రూరల్ మండలం ఫాజుల్‌నగర్‌లో బీఆర్ఎస్ కార్యాలయాన్ని మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్, పార్టీ సీనియర్ నాయకుడు గడ్డం హన్మండ్లు, సర్పంచ్ వేణుగోపాల్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గడ్డం హన్మండ్లు మాట్లాడారు. బీఆర్ఎస్ అధికారంలోకి రావడం ఖాయమని, మరోసారి మూడోసారి ముఖ్యమంత్రిగా కేసీఆర్, వేములవాడ ఎమ్మెల్యేగా చల్మెడ లక్ష్మీనరసింహారావు గెలవడం ఖాయమన్నారు. కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలన్నారు.



మర్రిపల్లిలో మహిళ ను ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్ఎస్ నాయకులు



ఫాజుల్‌నగర్‌లో మ్యానిఫెస్టో చూపిస్తున్న గడ్డం హన్మాండ్లు, సర్పంచ్ వేణుగోపాల్

# ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

- ఎస్పీ అఖిల్ మహాజన్
- కేంద్ర బలగాలతో కవాతు

ఎల్లారెడ్డిపేట, నవంబర్ 12: ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించేందుకు ప్రతిఒక్కరూ సహకరించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ పేర్కొన్నారు. శనివారం గొల్లపల్లిలో కవాతు నిర్వహించారు. శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. మండలంలోని సాధారణ, సమస్యాత్మక పోలింగ్‌స్టేషన్లను సందర్శించి పలు సూచనలు చేశారు. ఇక్కడ డీఎస్పీ ఉదయ్‌రెడ్డి, సీఐ శశిధర్‌రెడ్డి, ఎస్ఐ రమాకాంత్ ఉన్నారు.

కోనరావుపేట/వేములవాలడ రూరల్, నవంబర్ 11: కోనరావుపేట మండలంలోని కనగర్తి, పల్లిమక్త గ్రామాల్లో కేంద్ర పోలీసులు బలగాలతో ఎస్ఐ ఆంజనేయులు ఆధ్వర్యంలో ఫ్లాగ్‌మార్చ్ నిర్వహించారు. ఇక్కడ ఏఎస్ఐ శ్రీనివాస్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు. వేములవాలడ రూరల్ మండలంలోని లింగంపల్లి, హన్మాజీపేట, బొల్లారం, మల్లారం, మర్రిపల్లి, నాగయ్యపల్లి గ్రామాల్లో ఎస్ఐ మారుతి ఆధ్వర్యంలో కేంద్రబలగాలతో కవాతు నిర్వహించారు. కవాతులో ఏఎస్ఐ లక్‌పతి, పోలీస్ సిబ్బంది, కేంద్ర సాయుధ బలగాలు పాల్గొన్నాయి. ఈ సందర్భంగా ఎస్ఐలు మాట్లాడారు. ఎన్నికల దృష్ట్యా గ్రామాల్లో కేంద్ర సాయుధ బలగాలతో కవాతు నిర్వహించామన్నారు. గ్రామాల్లో అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా కేంద్ర బలగాలు బందోబస్తుకు వచ్చాయన్నారు.



గొల్లపల్లిలో ఫ్లాగ్‌మార్చ్‌లో పాల్గొన్న అఖిల్ మహాజన్

## ఘనంగా మహాలింగార్చన



రాజన్న ఆలయంలో దీపాలు వెలిగిస్తున్న భక్తులు

వేములవాడ టౌన్, నవంబర్ 11: మాస శివరాత్రి సందర్భంగా రాజన్న ఆలయంలో స్వామివారికి శనివారం ఆలయ స్థానాచార్యులు అప్పాల భీమాశంకర్ ఆధ్వర్యంలో ఘనంగా పూజలు నిర్వహించారు. ఉదయం 11 మంది రుత్వికులతో స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకాన్ని నిర్వహించారు. రాజన్న ఆలయ అద్దాల మండపంలో రాత్రి 366 లింగాలను, 366 జ్యోతులను లింగాకారంగా వెలిగించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.

## రాజన్నను దర్శించుకున్న ప్రముఖులు

వేములవాడ టౌన్, నవంబర్ 11: వేములవాడ పార్వతీ రాజరాజేశ్వర స్వామి వారిని శనివారం పలువురు ప్రముఖులు దర్శించుకున్నారు. సిరిసిల్ల అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల వ్యయ పరిశీలకుడు మణిగండసామి, ఎన్నికల జనరల్ అబ్జర్వర్ డాక్టర్ జగదీష్‌సోన్కర్, అదనపు కలెక్టర్ ఖీమ్యానాయక్, మున్సిపల్ ఇంజనీరింగ్ శాఖ ఇంజనీర్ ఇన్ చీఫ్ ఆర్.శ్రీధర్ దంపతులు దర్శించుకున్నారు. ఆలయంలో వారు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డిమండపంలో వారికి ఆలయ పర్యవేక్షకులు స్వామివారి ప్రసాదాన్ని అందజేశారు. వారి వెంట ఆర్డీవో పి.మధుసూదన్, తహసీల్దార్ మహేశ్, ఆలయ ప్రొటోకాల్ పర్యవేక్షకుడు సిరిగిరి శ్రీరాములు, అల్లి శంకర్, తిరుపతిరావు, మున్సిపల్ హెల్త్ డీఈ తిరుపతి, ఏఈలు నర్సింహస్వామి, వరుణ్,ఆర్ఐ సతీశ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

## ఘనంగా ముందస్తు దీపావళి వేడుకలు




రుద్రంగి: దీపావళి వేడుకల్లో పాల్గొన్న విద్యార్థులు

రుద్రంగి, నవంబర్ 11: రుద్రంగిలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో శనివారం ముందస్తు దీపావళి వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు పూలతో దీపం ఆకృతి చేసి దాని చుట్టూ దీపాలతో అలంకరించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ హరినాథ్ రాజు మాట్లాడారు. వాతావరణ కాలుష్యం జరుగకుండా దీపావళి పండుగను జరుపుకోవాలని సూచించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ ఎలిగేటి నరేశ్, డైరెక్టర్లు తీపిరెడ్డి వెంకట్‌రెడ్డి, ఎర్రం గంగనర్సయ్య, పడాల సురేశ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సిరిసిల్ల రూరల్, నవంబర్ 11: తంగళ్లపల్లిలోని శుభోదయ పాఠశాలలో శనివారం దీపావళి పర్వదిన వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా లక్ష్మీపూజ చేసి దీపాలను వెలిగించారు. అనంతరం విద్యార్థులు దీపాలంకరణ ఆకారంలో కూర్చున్నారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ శ్రీనివాస్‌యాదవ్, ప్రిన్సిపల్ సుధాకర్, ఫ్రీ ప్రైమరి ఇన్‌చార్జీ పద్మశ్రీ, వాణి,సరిత,కీర్తన,సుష్మిత, శిరిష, ఉపాధ్యాయ బృందం ఉన్నారు.

## బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడికి పరామర్శ

గంభీరావుపేట, నవంబర్ 11: గంభీరావుపేట బీఆర్ఎస్ పట్టణ శాఖ అధ్యక్షుడు పెద్దవేని వెంకటియాదవ్‌ను శనివారం బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య పరామర్శించారు. వెంకటియాదవ్ తండ్రి మల్లయ్య పది రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందాడు. మల్లయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఆగయ్య వెంట సెస్ డైరెక్టర్ గౌరినేని నారాయణరావు, బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు పాపాగారి వెంకటస్వామి గౌడ్, నేతలు బరిగెల అభిలాష్, అగ్గతి రాజు తదితరులు ఉన్నారు.



పెద్దవేని మల్లయ్య చిత్ర పటం వద్ద నివాళులుర్పిస్తున్న తోట ఆగయ్య